అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

భద్రాచలం, మార్చి 4: అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతాయని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మిగతా వాటిని సంబంధిత యూనిట్ అధికారులకు పంపి, త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారాప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఎస్వో సురేష్‌బాబు, ఏపీవో (పవర్) మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

దరఖాస్తులను స్వీకరిస్తున్న పీవో ప్రతీక్ జైన్

రుణాలను సక్రమంగా ఉపయోగించుకోవాలి

భద్రాచలం, మార్చి 4: ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలను స్వయం సహాయ సమూహ మహిళలు సక్రమంగా ఉపయోగించుకుని జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ కోరారు. ఈ మహిళలు తాము తయారు చేసిన వివిధ రకాల వస్తువులను పీవో సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో పరిశీలించారు. జీసీసీ ద్వారా కొన్నింటిని కొనుగోలు చేశారు. ఆ మహిళలతో ఆయన మాట్లాడుతూ.. బ్యాంక్ రుణంతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అధికారులు డేవిడ్ రాజ్, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 4: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలో మూలవరులకు ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు సోమవారం ధరింపజేశారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

'గృహజ్యోతి' వర్తించలేదని ఆందోళన

ఇల్లెందు రూరల్, మార్చి 4: ఒడ్డుగూడెం, రేపల్లెవాడ, ముత్తారపు కట్ట, కొమరారం, రోంపేడుకు చెందిన పలువురు విద్యుత్ వినియోగదారులు తమకు గృహజ్యోతి పథకం వర్తించలేదని, కొందరికి జీరో బిల్లులు వచ్చాయని, తమకు బిల్లులు రాకపోవడం ఏమిటని సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. దీనిపై ఎంపీడీవో ధన్‌సింగ్‌ను వివరణ కోరగా.. పథకానికి సంబంధించిన లాగిన్ ఇంకా రెడీ కాలేదని, వినియోగదారులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

'అర్హులందరికీ వర్తిస్తుంది'

కొత్తగూడెం అర్బన్, మార్చి 4: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి పథకం 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించిన వారికి మాత్రమే వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకం అమలుకు కచ్చితంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని ఉండాలని సూచించారు. దరఖాస్తులో ఏమైనా తప్పులు దొర్లినట్లైతే సరిచూసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మరోసారి ప్రజాపాలన దరఖాస్తు నంబర్, ఆధార్‌కార్డు, కరెంట్‌మీటర్, రేషన్‌కార్డు తీసుకొచ్చి ఇన్‌వార్డు సెక్షన్‌లో ఇవ్వాలని కోరారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని, వీటన్నింటినీ ఆన్‌లైన్ చేస్తానని చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చిన వెంటనే మరలా ఈ ధ్రువపత్రాలను జతపర్చి సరిచేస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ లోకల్ కోర్టు

టేకులపల్లి, మార్చి 4: టేకులపల్లి సబ్ స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టేకులపల్లి, బొమ్మనపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో సమస్యల పరిష్కారానికి టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ లోకల్ కోర్టు నడుస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈలు దేవనాయక్, ఏఈ బుజ్జికన్నయ్య సోమవారం తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, కొత్త మీటర్లు, బిల్లింగ్‌లో తప్పుల వంటి సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవచ్చన్నారు.

సాహితీ సదస్సుకు ప్రభాకరాచార్యులు

అశ్వారావుపేట టౌన్, మార్చి 4: మార్చి 9, 10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో నిర్వహిస్తున్న అఖిల భారత తెలుగు సాహితీ సదస్సులో ప్రసంగించేందుకు ఆహ్వానం లభించినట్లు సోమవారం ప్రముఖ సాహితీ వేత్త, సినారె అవార్డు గ్రహీత డా.సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తెలిపారు. 'కాళికాంబాసప్తశతి–ప్రకృతితత్వం' అనే అంశంపై ప్రసంగించేందుకు ఆహ్వానం లభించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

నిబద్ధతతో పనిచేయాలి

రామవరం, మార్చి 4 : సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. సోమవారం ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో కలిసి కట్టుగా పనిచేస్తూ సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు పని చేయాలని సూచించారు. ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, ఎంవీటీసీ మేనేజర్ బీవీఎస్ శర్మ, కే.చంద్రశేఖర్, డీవైపీఎం శ్రావణ్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇసుక స్వాధీనం

దుమ్ముగూడెం, మార్చి 4: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అక్రమంగా తరలించిన ఇసుకను రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. నిర్మాణ పనులు చేపట్టవద్దని సంబంధితులకు తహసీల్దార్ చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేశారు.

సాక్షం పథకానికి 'అంగన్‌వాడీ'ల ఎంపిక

అశ్వారావుపేట, మార్చి 4: మండలంలోని 38 అంగన్‌వాడీ కేంద్రాలు 'సాక్షం' అంగన్‌వాడీ పోషన్ 2.0 పథకానికి ఎంపికయ్యాయి. పిల్లలు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతల్లో పోషణ లోపం నివారణకు ఈ పథకం అధిక ప్రాధాన్యమిస్తుంది. ఎంపికైన కేంద్రాలకు సోమవారం కేంద్రం నుంచి బల్లలు, కబ్ బోర్డులు, సెల్ఫ్ ర్యాక్‌లు, డిస్ప్లే బోర్డులు, అద్దం, ఫజిల్ గేమ్, డ్రమ్ములు వంటి సామగ్రి అందాయి. వీటిని సీడీపీవో రోజా రాణి పంపిణీ చేశారు.

వాణిజ్య పంటల సాగుతో లబ్ధి

పినపాక, మార్చి4: రైతులు వాణిజ్య పంటలు సాగుచేసి లబ్ధిపొందాలని జిల్లా వ్యవసాయ అధికారి బూబూరావు రైతులకు సూచించారు. సోమవారం ఆయన పినపాక మండలంలో పర్యటించి వరి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి విధానాలు అవలంభించడంతో పాటు వాణిజ్య పంటలైన మిర్చి, ఆయిల్‌పామ్, పత్తి వంటి పంటలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మల్చింగ్ పద్ధతి ద్వారా కాలుపురాకుండా, నేల తేమ శాతాన్ని కాపాడుతూ ఎక్కువ రాబడి వచ్చే విధానాలు అవలంభించాలన్నారు. ఏవో ఛటర్జీ, ఏఈవోలు కేశవరావు, లక్ష్మణ్‌రావు, వైస్ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గునుగంటి సమ్మయ్య, రైతులు సాయిబాబా, గోగిరెడ్డి, రమణారెడ్డి, బూర వీరబాబు పాల్గొన్నారు.

పినపాక: పంటను పరిశీలిస్తున్న బాబూరావు

పంటల పరిశీలన

కరకగూడెం, మార్చి 4: మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సోమవారం పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా మండలంలోని పలు గ్రామాల్లో సాగుచేస్తున్న వరి, మిర్చి రైతులను నేరుగా కలిసి మాట్లాడారు. రైతులు వరి, మిర్చి, పత్తి పంటలో వచ్చే చీడపీలకు సరైన మోతాదులో వ్యవసాయ అధికారుల సూచనలతో సకాలంలో మందు పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఆన్‌లైన్‌లో పంట వివరాల నమోదును పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి ఛటర్జీ, ఏఈవోలు ప్రశాంత్, అనిల్ ఉన్నారు.

ఏపీజీవీబీలో ఖాతాదారుల ఆందోళన

ములకలపల్లి, మార్చి 4: మండల పరిధిలోని జగన్నాధపురం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు వద్ద ఖాతాదారులు సోమవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ.. రెండు, మూడు సంవత్సరాలుగా పెన్సన్ , రైతుబంధు డబ్బులను హోల్డ్‌లో పెట్టారని, ఆసరాతోనే జీవనం సాగించే నిరుపేదలు చాలా మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వాగ్వాదానికి దిగడంతో మేనేజర్ మెల్లగా క్కడి నుంచి జారుకున్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సతీశ్‌కుమార్

పినపాక, మార్చి 4: లయన్స్‌క్లబ్ పినపాక మండల అధ్యక్షుడిగా గడ్డం సతీశ్‌కుమార్, కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా బస్సు శ్రీనును ఎన్నుకున్నారు. సోమవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీని సభ్యులు అభినందించారు.

'జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పిస్తా'

పినపాక, మార్చి 4: అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గోపాలరావుపేట గ్రామంలో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సీఐ కరుణాకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎటువంటి సమస్యలు ఉన్నా తనను నేరుగా సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ప్రెస్‌క్లబ్ సభ్యులు బిల్లా నాగేంద్రబాబు, బూర శంకర్, సనప భరత్, కీసర సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వన్య ప్రాణులకు తాగునీటి సంప్‌లు ఏర్పాటు

సారపాక, మార్చి 4: వేసవికాలం సమీపిస్తుండడంతో అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అటవీ అధికారులు తాగునీటి సంప్‌లు ఏర్పాటు చేశారు. సోమవారం డీఆర్‌వో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎఫ్‌బీవో భీమ్ చంద్ మండలంలోని ముసలిమడుగు, ఇరవెండి, మోతే, కృష్ణసాగర్ అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటి సంప్‌లో పంచాయతీల ట్యాంకర్ల ద్వారా నీటిని నింపారు.

ఆటల పోటీలు

ఇల్లెందు రూరల్, మార్చి 4: సింగరేణి ఇల్లెందు ఏరియా పరిధిలో సోమవారం యాజమాన్యం మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించింది. విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు బహుమతులు అందజేస్తామని తెలిపింది. పోటీలను సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్ పర్యవేక్షించారు.

విధుల్లో చేరిన జిల్లా అధికారులు

అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, మార్చి 4 : ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లాకు కేటాయించిన అధికారులు సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆలను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్‌టీవోగా వెంకటరమణ, జిల్లా ఉద్యాన అధికారిగా సూర్యనారాయణ, భద్రాచలం ఆర్డీవోగా కే.దామోదర్‌రావు బాధ్యతలు చేపట్టి కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు కలిసికట్టుగా పనిచేసి జిల్లా ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ వారికి సూచించారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై జగిత్యాలకు వెళ్తున్న డాక్టర్ పర్సా రాంబాబును కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రియాంక ఆల సోమవారం సన్మానించారు. డీఆర్‌వో రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి భూమి పూజ

పాల్వంచ, మార్చి 4: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం ఎకరం స్థలం కేటాయించింది. పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో బీసీఎం రోడ్డు పక్కన ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఎకరం భూమిలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భూమి పూజ చేశారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డీఎండబ్ల్యూవో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ సంజీవరావు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు కాల్వ భాస్కర్‌రావు, ప్రకాశ రావు, సోమయ్య, మోహన్‌రావు, నాగేశ్వరరావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

పాల్వంచ, మార్చి 4 : పట్టణంలోని రాంనగర్‌కు చెందిన పేద విద్యార్థికి ఉన్నత చదువుల కోసం వెంపటి నర్సింహారావు, అనసూయమ్మల జ్ఞాపకార్థం పట్టణ సీపీఐ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు ఆర్థిక సాయం చేశారు. రూ.10 వేలను సదరు విద్యార్థికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు సింగరేణి మెడికల్ బోర్డు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 4 : సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల్లో భాగంగా కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారి వారసులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు మెడికల్ బోర్డును మంగళ, బుధవారం నిర్వహించనున్నారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే న్యాయం చేయాలని సింగరేణి కార్మికులు కోరుతున్నారు.

'బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకుందాం'

కొత్తగూడెం అర్బన్, మార్చి 4 : బీజేపీ కార్పొరేట్ ప్రభుత్వమని, దాని నుంచి దేశాన్ని కాపాడుకుందామని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. మంచికంటి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్‌తో దాడి చేయడం సిగ్గుచేటన్నారు. నాయకులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు కనకయ్య, వినోద పాల్గొన్నారు.

'సఖి'ని సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లెందు రూరల్, మార్చి 4: ఇల్లెందులోని సఖి వన్‌స్టాప్ సెంటర్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ సూచించారు. 'సఖి' సేవలపై సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు నిర్భయంగా గృహహింస, వరకట్నం వేధింపులు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వ్యాపార పరమైన లైంగిక దోపిడీపై పోరాడవచ్చన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదిస్తే వెంటనే వైద్య, పోలీస్, న్యాయ, తాత్కాలిక వసతితోపాటు కౌన్సిలింగ్ సేవలు అందుతాయన్నారు. అత్యసవర సమయాల్లో 181 హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరుటౌన్, మార్చి4: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కోల్ శాంపిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ మణుగూరు యూనియన్ బ్రాంచి కార్యదర్శి వై రాంగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోల్ శాంపిల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడంతో పాటు కనీస వేతనం అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ లక్ష్మీనారాయణ, దుర్గాల సుధాకర్, రాయల భిక్షం, రామనర్సయ్య, ఆదర్ల సురేందర్, కొత్త పల్లి సీతారాములు, ఎస్‌కే సర్వర్, రాయ లింగు, నాగరాజు, కోల్ శాంపిల్ కార్మికులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

పేరు మార్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, ఇ.నెం. 2-139/4, బసప్ప క్యాంప్, సారపాక గ్రామానికి చెందిన **కైపు వెంకట నాగమణి** W/o. అచ్చిరెడ్డి, అను నేను **కైపు నాగమణి**, గా పేరు మార్చుకున్నాను. 05-02-2024వ తేదీన అఫిడవిట్ ప్రకారం లాయర్ పడవల శ్రీనివాస్ గారి ద్వారా మార్చుకోవడం జరిగింది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పల్స్‌పోలియో విజయవంతం

చండ్రుగొండ, మార్చి 4: జిల్లా వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైందని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి శిరీష తెలిపారు. సోమవారం మండలంలోని మద్దుకూరు గ్రామ శివారులోని మంగళబోడు(గొత్తికోయల) గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో ఆమె ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారా ? లేదా? అనే విషయాలను తెలుసుకున్నారు. అనంతరం చండ్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలియోరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. మెడికల్ ఆఫీషర్ కనకం తనూజ, ఎర్రగుంట వైద్యశాల ప్రియాంక, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, మార్చి 4: 0– 5 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్‌వో శిరీష అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, మార్చి 4: ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం కన్వీనర్ టి.రాజు సూచించారు. మండలంలోని సుభాష్‌నగర్‌లో సోమవారం ఆయన ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా రెండోరోజు సోమవారం చండ్రుగొండ మండలం మంగళబోడును డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష సందర్శించారు. 22మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మద్దుకూరు, ఎర్రగుంట పీహెచ్‌సీలోని 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంగళబోడు గొత్తికోయ ఆవాసాలను సందర్శించి పల్స్‌పోలియోపై అవగాహన కల్పించారు. చండ్రుగొండ, ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్యులు తనూజ, ప్రియాంక పాల్గొన్నారు.

చండ్రుగొండ: పోలియో చుక్కలు వేస్తున్న డీఎంహెచ్‌వో

అశ్వాపురం, మార్చి 4: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆస్పత్రి వైద్యురాలు సంకీర్తన పరిశీలించారు. ప్రతిఒక్కరూ పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు.

ఉద్యాన పరిశోధనలు బలోపేతం

పంటల ఫలసాయంపై వేలం నిర్వహిస్తున్న అధికారులు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 4: ఉద్యాన పరిశోధనలను బలోపేతం చేయనున్నట్లు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర ఉద్యాన యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.అడపా అనీల్‌కుమార్ అన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం అల్లిపల్లి, లింగాలపల్లి, అశ్వారావుపేట మండలం గంగారం గ్రామాల్లో పలు ఉద్యాన, అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇతర దేశాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నామని వివరించారు. రైతులకు దీర్ఘకాలిక నికర ఆదాయం కేవలం ఉద్యాన పంటల ద్వారానే అందుతుందన్నారు. పంట పురుగుల నివారణ, సస్య రక్షణ చర్యలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సాగులో ఉన్న ఉద్యాన పంటలను పరిశీలించారు. ఆయన వెంట మల్యాల హెచ్‌ఆర్ఎస్ సీనియర్ సైంటిస్ట్ డా.కె.భాస్కర్, వ్యవసాయ కళాశాల అసోషియేట్ డీన్ డా.హేమంత్ కుమార్, హెచ్‌ఆర్ఎస్, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డా.విజయ కృష్ణ, డా.జి.గోపాల కృష్ణమూర్తి, రైతు నాయకులు బండి భాస్కర్, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, తుమ్మల శేషు, యర్నా వసంతం, జగన్, కేదాసీ వెంకట సత్యనారాయణ, జీవన్‌రావు ఉన్నారు.

హెచ్‌ఆర్ఎస్‌కు రూ.5.19 లక్షల ఆదాయం

ఉద్యాన పంటల ఫలసాయం వేలం ద్వారా రూ.5.19 లక్షల ఆదాయం లభించింది. స్థానిక ఉద్యాన పరిశోధనా కేంద్రంలో సోమవారం కొబ్బరి, మామిడి, జీడి, సపోటా వంటి పంటలకు ములుగు కొండా లక్ష్మణ్ స్టేట్ ఉద్యాన యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.ఎ.అనీల్ కుమార్ నేతృత్వంలోని బృందం వేలం నిర్వహించింది.

కేసీఆర్‌ని కలిసిన కోనేరు చిన్ని

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 4 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు, కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కోనేరు చిన్ని సోమవారం కలిశారు. హైదరాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సమావేశానికి జిల్లా నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. వారిలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కోనేరు చిన్ని కేసీఆర్‌ను కలిసి స్థానిక సమస్యలపై వివరించారు.

ఎంపీ వద్దిరాజును కలిసిన దిండిగాల

పాల్వంచ, మార్చి 4 : రాజ్యసభ సభ్యుడిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేంత వరకు, కేసీఆర్ సూచన మేరకు పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషిచేద్దామని వద్దిరాజు సూచించినట్లు రాజేందర్ తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఉన్నారు.

కలెక్టరేట్‌లో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 4 (నమస్తే తెలంగాణ) : కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలందరూ పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు. పోస్టాఫీస్‌లో సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, మనీ ఆర్డర్, రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్టు తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరట్ ఏవో గన్యా, పోస్టల్ సూపరింటెండెంట్ ఖమ్మం బి.రవికుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కొత్తగూ